




తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక


జిల్లాల అనుబంధం








•సంపుటి : 4 •సంచిక : 224 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ మంగళవారం 10 సెప్టెంబర్ 2024 •పేజీలు : 11 •వెల : 6/-


# భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు..

**అక్షరవిజేత హైదరాబాద్ :** మంకీ పాక్స్ అక్కడో ఇక్కడో అనుకుని వచ్చిన వారికి దేశంలోకి అది ప్రవేశించింది అన్నది తెలిసి కలవరపడుతున్నారు. మంకీ పాక్స్ ముప్పు మనకు లేదని ధీమాగా ఉన్న వారికి ఇది నిజంగా అలజడి రేపే అంశమే. నిజానికి చూస్తే మంకీ పాక్స్ గురించి గత కొంతకాలంగా విపరీతంగా ప్రచారం సాగుతోంది. భారత్ అయితే విదేశీ విమానాల ద్వారా వచ్చే వారిని నేరుగా ఎయిర్ పోర్టులలోనే తనిఖీలు చేస్తూ అప్రమత్తం అవుతోంది. అయితే ఇప్పటిదాకా ఆఫ్రికా యూరోపియన్ దేశాలలోనే మంకీ పాక్స్ ఉందని భావించారు. కానీ అది దేశంలోకి ప్రవేశించింది అని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ కేసుకు సంబంధించిన ఉనికిని భారత్ లో కనుగొన్నామని ఆ శాఖ పేర్కొంది. ఢిల్లీలో ఒకరికి మంకీ పాక్స్ వచ్చిందని నిర్ధారించింది. బాధితుడిని ఐసోలేషన్ లో ఉంచి టెస్టులు చేయగా ఇది వెల్లడి అయింది.ఆ రోగికి వెస్ట్ ఆఫ్రికన్ క్లాడ్ టూ రకం మంకీ పాక్స్ వచ్చినట్లుగా పేర్కొంది. అయితే ఆ రోగి ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారని ఎటువంటి ఇబ్బందులు లేవని కూడా పేర్కొంది. అదే సమయంలో దేశంలో ప్రస్తుతానికి ఎలాంటి ప్రమాదం మంకీ పాక్స్ వల్ల లేదని పేర్కొంటూనే అప్రమత్తంగా ఉండాలని కేంద్రం దేశంలోని వివిధ రాష్ట్రాలను కోరింది. ప్రతీ రాష్ట్రంలో ఐసోలేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయలని టెస్టింగులు చేయాలని కూడా సూచించింది. ఇదిలా ఉండగా 2022 జులై నుండ

• భారతదేశంలో ఇప్పటిదాక 30 కేసులు ఈ విధంగా నమోదు అయ్యాయని ఇది కూడా అందులో ఒకటి అని పేర్కొంది. ఈ కేసు విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని కేంద్రం స్పష్టం చేసింది. అంతే కాదు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిన విధంగా చూస్తే మంకీ పాక్స్ క్లాడ్ వన్ హెల్త్ ఎమర్జెన్సీకి చెందిన కేసు కాదని కూడా పేర్కొంది

## పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా అరికెపూడి గాంధీ



**అక్షరవిజేత హైదరాబాద్ :** పబ్లిక్ అకౌంట్స్ కమిటీ, ఎస్టిమేట్స్ కమిటీతో పాటు ప్రజా పద్దుల సంఘానికి చైర్మన్లను నియమించింది ప్రభుత్వం. ఈ మేరకు శాసనసభ కార్యదర్శి వీ నరసింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, ఎస్టిమేట్స్ కమిటీ చైర్మన్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ప్రజా పద్దుల సంఘం చైర్మన్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య నియామకం అయ్యారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి వేముల, గంగుల కమలాకర్, రావూరి ప్రకాశ్ రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, రామ్ రావు పవార్, అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల, కూనంనేని సాంబశివరావు, ఎమ్మెల్సీలు జీవన్ రెడ్డి, భాను ప్రసాద్ రావు, ఎల్ రమణ, సత్యవతి రాథోడ్ నియామకం అయ్యారు. ఎస్టిమేట్స్ కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు సునీతా లక్ష్మారెడ్డి, సుధీర్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, విజయ రమణారావు, కోరం కనకయ్య, రామ్‌దాస్ మాలోత్, యశస్విని మామిడాల, రాకేశ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఎంఎస్ ప్రభాకర్ రావు, సుంకరి రాజు, టీ రవీందర్ రావు, యాదవ రెడ్డి నియామకం అయ్యారు. ప్రజా పద్దుల కమిటీలో సభ్యులుగా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, కేపీ వివేకానంద, వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మకాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సంజీవ రెడ్డి, లక్ష్మీ కాంతా రావు, కౌసర్ మోహినోద్దీన్, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, తాతా మధుసూదన్, మీర్జా రియాజుల్ హసన్ నియామకం అయ్యారు.

## రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలి

**-హరీశ్‌రావు**



**అక్షరవిజేత హైదరాబాద్ :** అత్యధిక తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు అన్యాయం జరుగుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని 16వ ఆర్థిక సంఘానికి సూచించినట్లు ఆయన తెలిపారు.

కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ బనగారియా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం నేడు ప్రజాభవన్‌లో పలు రాజకీయ పార్టీలు, స్థానిక సంస్థలు, వ్యాపార వాణిజ్య సంస్థల ప్రతినిధులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్టీ తరపున హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, కేపీ వివేకానంద హాజరయ్యారు. తొలి రోజు 16వ ఆర్థిక సంఘం ముగిసిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

16వ ఆర్థిక సంఘానికి బీఆర్ఎస్ తరపున పలు ప్రతిపాదనలు చేసినట్లు హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని సూచించాం. తెలంగాణలో ఎత్తిపోతల పథకాలు మాత్రమే సాధ్యమవుతాయి. ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం తప్పకుండా నిధులు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిపై సీఎం సమీక్ష



**అక్షరవిజేత హైదరాబాద్ :** హైదరాబాద్ శివారులోని గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో సీఎంతో పాటు పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో ముచ్చర్ల ప్రాంతంలో ఇప్పటికే ఎంపిక చేసిన పరిసరాల్లో గ్రీన్ ఫార్మా సిటీని అద్భుతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చిన నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిం చుకోవాలని చెప్పారు. పర్యావరణహితంగా కాలుష్య రహితంగా ఉండేలా గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది లేకుండా పరిశ్రమల అభివృద్ధి జరగాలన్నారు. అక్కడ అభివృద్ధికి అవసరమైన రోడ్లు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాల నిర్మాణాలను వీలైనంత తొందరగా చేపట్టాలని సీఎం ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, వాటికి అనుగుణంగా మౌలిక సదుపాయాలు ఉండాలని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. పక్కాగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని పనులు చేయాలని సూచించారు. గ్రీన్ ఫార్మా సిటీలో పెట్టుబడులకు ఇప్పటికే పేరొందిన ఫార్మా కంపెనీలు ముందుకు వస్తున్నాయని, త్వరలోనే ఆ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతామని సీఎం తెలిపారు.

ఔషధాల తయారీ కంపెనీలు, బయోటెక్ అండ్ లైఫ్ సైన్సెస్ కంపెనీలకు కొత్తగా నెలకొల్పే అత్యాధునిక గ్రీన్ ఫార్మా సిటీ సింగిల్ స్టాప్‌గా ఉండాలని అభిప్రాయపడ్డారు. యాంటీ బయాటిక్స్, ఫెర్మంటేషన్ ఉత్పత్తులు, సింథటిక్ డ్రగ్స్, రసాయనాలు, విటమిన్లు, వ్యాక్సిన్లు, డ్రగ్ ఫార్ములేషన్స్, న్యూట్రాస్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, ప్రత్యేక రసాయనాలు, కాస్మోటిక్స్ తదితర సంబంధిత ఉత్పత్తులన్నింటికీ ఫార్మా సిటీలో ప్రాధాన్యం ఉంటుందని చెప్పారు. పరిశోధన, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామన్నారు. పరిశోధన, శిక్షణ, నైపుణ్యాలకు అవసరమైన ప్రత్యేక విశ్వ విద్యాలయం ఉంటుందని అన్నారు. హెల్త్ కేర్, ఫార్మా రంగంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేలా అందులో కోర్సులు నిర్వహించాలని సూచించారు.

# ప్రతి జిల్లాలో హైడ్రా పనిచేయాలి

**-స్వార్థపరులు హైడ్రాను అడ్డుకోవడం మానుకోవాలి**

**-బడా బాబులు నాళాలను ఆక్రమించుకోవడం తగదు**

**-కాంగ్రెస్ పార్టీ నవాబ్పేట్ మండల ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్**



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** ప్రతి జిల్లాలో హైడ్రా పని చేయాలని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మీనేపల్లి శివప్రసాద్ అన్నారు. సోమవారం నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివప్రసాద్ అక్షర విజేత వికారాబాద్ ప్రతినిధితో మాట్లాడుతూ,హైదరాబాద్ నూ హైడ్రా హడాలేతిస్తూ అక్రమదారుల గుండెలో భయము కల్పిస్తుందని అన్నారు. కొంత మంది దోపిడీదారులకూ కొమ్ము కాసే నాయకులు పని గట్టుకుని హైడ్రావల్ల ఒరిగేది ఏమి లేదు అని సీఎంను అనటం మానుకోవాలని అన్నారు. తెలంగాణలోని ప్రతిగ్రామంలో హైడ్రా కొనసాగించాలని, సలహాలు సూచనలు ఇస్తుంటే కొంతమంది మిగ్గుడు పడని నాయకులు దీనివల్ల అభివృద్ధి అంత ఆగుతుందన్నట్టు ప్రజల్లో ఏదో చెడు అలజడి సృష్టించాలని అనుకోటం మాను కోవాలని పేర్కొన్నారు. దమ్మున్న సీఎం మా నాయకుడు అందుకే ముందుచూపు తో రాబోవు తరాల భవిషత్ కోసం హైడ్రా తీసుకురావడం జరిగిందని అన్నారు. మొన్న హైదరాబాద్ నిన్న ఖమ్మం"వరదలతో నగరాలు మునిగిపోతు ధన, ప్రాణ నష్టం ప్రతిసంవత్సరం జరుగుతూనే వుందనీ అన్నారు. అంతటి ప్రకృతి విలయ తాండవంకు భాద్యులు ఎవ్వరనీ, గతపాలకులందరి నిర్లక్ష్యం వల్లనే నగరాలు మునిగి పోతున్నాయని మండిపడ్డారు. ఎవరైనా మంచి పని చేస్తే దానిని ప్రతి ఒక్కరూ స్వాగతించాలని, కొందరు పనిగట్టుకుని విమర్శలు చేయడం తగదని హితవు పలికారు.

# ఆపదలో ఉన్న వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

**డిసిసి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ షాబుద్దీన్**



**అక్షర విజేత సిద్దిపేట :** సోమవారం రోజు సిద్దిపేట గవర్నమెంట్ హాస్పిటల్ లో పెద్ద గుండవెల్లికి చెందిన గంట బాలయ్య ఎస్సీ దళితుడు అనారోగ్యంతో బాధపడుతుంటే గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకురావడం జరిగింది.సీరియస్ గా ఉన్న బాలయ్య ని ఐసీయూలో తరలించగానే మహమ్మద్ షాబుద్దీన్ డిసిసి జనరల్ సెక్రెటరీ కి సమాచారం అందించడం జరిగింది.అందించిన వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి వారి కుటుంబానికి ధైర్యం ఇచ్చి ఐసీయూలోకి వెళ్లి గంట బాలయ్య ని పరామర్శించి అక్కడ ఉన్నటువంటి డాక్టర్లతో మాట్లాడి బయటికి వచ్చి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ మీకు అండదండగా ఉంటది అని చెప్పడం జరిగింది.అదేవిధంగా ఇట్టి పరిస్థితి సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ దృష్టికి తీసుకెళ్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిట్టు రాంబాబు రవీందర్ రెడ్డి బాకూరి రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి : కమిషనర్ ఆశ్రిత్ కుమార్



**అక్షర విజేత సిద్దిపేట** పట్టణంలోని 28 వ వార్డులో కౌన్సిలర్ కె.మల్లికార్జున్ తో కలిసి వార్డులో పర్యటించారు. వార్డులో మురికి కాలువ పక్కన ఉన్నటువంటి పిచ్చి మొక్కలు, చీదు తొలగించాలని మరియు మురికి కాలువ పైభాగాన ఉన్నటువంటి మట్టిని సైతం తొలగించాలని లేదంటే మురికి కాలువలో మట్టి పడటం వలన నీరు నిలిచిపోతుందన్నారు.గృహాల వద్ద ఉన్నటువంటి మట్టి,రాళ్ల కుప్పలను తొలగించాలని లేదంటే పాములు,విష కీటకాలు,దోమలు ఆవాసం చేసుకుంటాయని కావున వెంటనే తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు.

అనంతరం బాల సాధనంలో వర్షపు నీరు నిలిచిపోవడం గమనించిన కమిషనర్ వెంటనే నీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లోకి వెళ్ళేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రైతు బజార్ లో సదర్శించటం జరిగింది. మార్కెట్ లో వెలువడే తడి చెత్త ద్వారా తయారయ్యే బయో గ్యాస్ ప్లాంట్ నీ తిరిగి వాడుకలోకి తీసుకురావాలని మరియు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ లో కంపోస్టు పిట్ ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందికి సూచించారు.వారి వెంట కౌన్సిలర్ కె.మల్లికార్జున్ గారు, సానిటరీ ఇన్స్పెక్టర్ లు,మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివ్వంపేట మండలప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ అజీజ్ ఏకగ్రీవ ఎన్నిక!!



**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్ అజీజ్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఓ ఫంక్షన్ హాల్లో లో ప్రెస్ క్లబ్ కార్యవర్గ సమావేశంలో అబ్దుల్ అజీజ్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూతమపై నమ్మకంతో ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యుల నమ్మ కాని వమ్ము చేయాకుండా జర్నలిస్టుల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని అన్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శిగా గోవిందరాజ్ చారి, గౌరవఅధ్యక్షుల వెంకటేష్, ఉపాధ్యక్షునిగా బి.నర్సింలు గౌడ్, కార్యదర్శిలు గా రాజీపేట నాగేష్ ముదిరాజ్, కోండ సంపత్ కుమార్ చారి, ఎస్ వేంకటేష్,కోశాధికారిగా షబ్బీర్ ప్రచార కార్యదర్శిగా ఆనంద్, సలహాదారులుగా డి, సంతోష్, కే,సత్యనారాయణ గౌడ్ కార్యవర్గ సభ్యులుగా గణేష్ కుమార్ చారి, ఏం డీ ఖదీర్,బాలు నాయక్,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సందర్భంగా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ వారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పద్మ చారి, ఆర్.శ్రీకాంత్, పి.సందీప్, ప్రవీణ్ వెంకటేష్ ఎన్నికయ్యారు.

# తాగునీటి మరియు వీధి కుక్కల సమస్యను తీర్చిన ఏఈ అన్వేష్




**అక్షర విజేత సిద్దిపేట** సోమవారం రోజు 5వ వార్డ్ లో కొన్ని వీధులలో నల్లా నీళ్లు రావడం లేదు అని ఏయి అన్వేష్ కి చెప్పి సిబ్బందితో చెక్ చెపియడం జరిగింది. రెండు మూడు రోజులలో సమస్యను పరిష్కరించడం జరుగుతుంది.అలాగే వీధి కుక్కల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు 5వ వార్డ్ కి కుక్కల వాహనం తెప్పించి మున్సిపల్ సిబ్బందితో కుక్కలను పట్టించడం జరిగింది అలాగే ఇంకా కూడా పట్టించడం జరుగుతుంది ప్రజలకి ఇబ్బంది లేకుండా చేయడం జరుగుతుంది అన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎర్రబెల్లి పున్నం చందర్ రావు



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ ను సోమవారం హైదరాబాదులోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకుడు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, పెద్ద కోమటీపల్లి మాజీ సర్పంచ్ మంద సునీల్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా..పుష్పగుచ్చం అందించి..శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి పున్నం చందర్ రావు మాట్లాడారు. ఎంతో క్రమశిక్షణతో..పార్టీ పట్ల విధేయతను చూపుతూ..పార్టీ ఎదుగుదల కోసం కష్టపడిన బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ సేవలను గుర్తించి అధిష్టానం ఆయనను టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ను అడ్డుకోవడం సమంజసం కాదు : దేవులపల్లి రాజేందర్ మాదిగ



**అక్షర విజేత,నంగునూర్:-** నంగునూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి దేవలపల్లి రాజేందర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఎస్సి. ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసే విధంగా అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా వర్గీకరణ పై కాలయాపన చేయకుండా. ఆర్డినెన్స్ తేవాలని డిమాండ్ చేశారు. మాల మహానాడు పేరు మీద ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకత పోరాట సమితి ప్రకటించడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు ఎస్సీ 59 కులాల ఎవ్వరి వాటా వారికి. జనాభా దామాషా ప్రకారంగా వారికి పంపిణీ జరిగిన రోజు సమానత్వం లేకుండా ఐక్యత కోరుకోవడం న్యాయం కాదన్నారు వర్గీకరణ పై వ్యతిరేక పోరాటాలు కాకుండా వర్గీకరణ సాధించుకుందాం ఐక్యత పెంచుకుందాం అన్నారు ఎస్సీ. ఎస్టి సబ్ ప్లాన్ నిధులను అమలు చేసుకుందామని ఎస్సీ ఎస్టీ ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ల సాధనకై పోరాటానికి సిద్ధమవుదామన్నారు. రిజర్వేషన్ల జనాభా దామాషా ప్రకారం గా పెంచాలని రాష్ట్ర. కేంద్ర ప్రభుత్వాలపై యుద్ధానికి సిద్ధం కావడానికి కలిసి రావలసిందిగా మాల మహానాడు నాయకత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నర్సింలు, మండల అధికార ప్రతినిధి దేవులపల్లి కృష్ణ, సీనియర్ నాయకులు దేవులపల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షునికి అభినందనలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు పి, నవీన్ గుప్తా!!



అక్షర విజేత, శివంపేట. తెలంగాణ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షులు గా నియామకమైన మహేష్ కుమార్ గౌడ్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ టైగర్ మైనంపల్లి హనుమంతరావు గృహంలో నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి , మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ తో కలిసి అభినందనలు తెలియజేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నవీన్ గుప్తా.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకట రామిరెడ్డి, బండారి గంగాధర్, కరుణాకర్ రెడ్డి, మాధవరెడ్డి, లక్ష్మీ కాంతారావు , నారా గౌడ్ ,వెంకట్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి ,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్, వారాల గణేష్ ,వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.!

### -కొడకంచి శ్రీనివాస్ గౌడ్!!



అక్షర విజేత, శివంపేట. తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ పూలబుకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మరియు మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంతం, మాజీ పిఏస్ఈఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, శివంపేటమాజీఎంపీటీసీ జంగం విజయ వెంకటేశం, గోమారం మాధవరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మంతూరి రమేష్ గౌడ్, నారా గౌడ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు తిరుపతి రాథోడ్, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొడకంచి గణేష్ గౌడ్, సూర్యం సోహన్, కాముని నాగేష్, హరిబాబు, ముద్ద గల నర్సింలు, మరియు శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల మెడికల్ క్యాంపు







అక్షర విజేత:నర్సింహులపేట ఇటీవల కురిసినభారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు టైఫాయిడ్ మలేరియా చికెన్ గున్యా డెంగ్యూ విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున నర్సింహులపేట మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మెడికల్ క్యాంపు నిర్వహించి విషజ్వరాలతో వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న70 మందికి డెంగ్యూ టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయడం జరిగింది. మెడికల్ క్యాంపులో తాహాశీల్దార్ నాగరాజు పాల్గొని ప్రజలుఇంటి పరిసరాలలో నీరు నిలవఉండ కుండా చూసుకోవాలని కాచి వడబోసిన గోరువెచ్చని నీరు మాత్రమే త్రాగాలని ఇంకాపలు సూచనలు చేశారు. రోగుల యొక్క నమోదు బుక్కును పరిశీలించారు ఈ కార్యక్రమంలో గిర్దవార్ బి. అఖిల్, మోహన్ కుమార్, పి. హెచ్. సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్. చైతన్య ఆశ నోడల్ సూపర్వైజర్ సుజాత ఎం. ఎల్. హెచ్.పి.అన్వేష్ ఏ.ఎన్.ఎంలు,ప్రసూన,కృష్ణవేణి ఆశ కార్యకర్త వెంకటలక్ష్మి పాల్గొన్నారు

## ఫార్మా కంపెనీ లతో రైతులకు అన్యాయం చెయ్యొద్దు



అక్షర విజేత జహీరాబాద్ ప్రతినిధి జహీరాబాద్ ఎమ్మెల్యే కోనేటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ న్యాల్కల్ మండలంలో ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీ వల్ల మూడు గ్రామాలకు కలుషితం అవుతాయని ఫార్మా కంపెనీ ఏర్పాటుని నిరసిస్తూ సంగారెడ్డిలోని కలెక్టరేట్ కార్యాలయం ముందు రైతులతో కలిసి ధర్నా నిర్వహించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే డిసిఎంఎస్ చైర్మన్ మాట్లాడుతూ న్యాల్కల్ మండలంలోని 2003 ఎకరాలలో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఆమండలంలోని మూడు గ్రామాల ప్రజలకు నష్టం వాటిల్లుతుంది రైతులకు వ్యవసాయం తప్ప మరో జీవనోపాధి తెలవదు ఉన్న ఊరును తమ తల్లి లాంటి భూమిని వదులుకోలేక తమ పోలేమని గ్రామస్తులు వాపోతున్నారు

ఫార్మా కంపెనీని ఏర్పాటు చేయడం వల్ల అక్కడ భూ కాలుష్యం వాతావరణ కాలుష్యం నీటి కాలుష్యం ఏర్పడతాయి భవిష్యత్తులో సాగునీటికి తాగునీటికి కష్టాలు ఏర్పడతాయని ఇప్పటికే కాలుష్యం వల్ల బోర్లు వేసిన నీళ్ళు స్వచ్ఛంగా రావడం లేదని ఇప్పుడు ఈ ఫార్మాసిటీ కంపెనీని ఏర్పాటు చేయడం వల్ల రైతులకు కోలుకోలేని దెబ్బ పడుతుంది కాబట్టి ఈ ఫార్మాసిటీని నిలిపి వేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ మాజి సర్పంచ్ లు రవి మారుతి మాజి ఎంపీటీసీ శ్రీపతి గ్రామాల రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వరద బాధితులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్, సత్య సాయి సేవా సమితి చేయూత

### - బాధితుల సహాయార్థం బట్టలు నిత్యవసరాలు అందజేసిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు



అక్షరవిజేత,సూర్యాపేట ప్రతినిధి : కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాల మూలంగా వచ్చిన వరదలతో తీవ్రంగా నష్టపోయిన ఖమ్మం పట్టణ వరద బాధితులకు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి 104ఏ గవర్నర్ రాచర్ల కమలాకర్, వాసవి క్లబ్ జిల్లా ఇన్చార్జి అమ్మకు గౌరవం తెడ్ల పల్లవి, క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పబ్బా గీత ఆధ్వర్యంలో బట్టలు నిత్యవసరాల వస్తువులు అందజేసేందుకు ఖమ్మం పట్టణానికి తరలి వెళ్లారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వరదల మూలంగా ఖమ్మం పట్టణంలో పరిస్థితి దయానియంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. బట్టలు, కడుపునిండా తిండి లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలుసుకొని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వి 104 ఏ ఆధ్వర్యంలో తామంతా కలసి బట్టలు, బియ్యం, నిత్యవసరాలు సమకూరుస్తున్నట్లు తెలిపారు. దాతలు ముందుకు వచ్చి ఖమ్మం వరద బాధితులకు తమకు చేతనైన సహాయ సహకారాలు అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. బియ్యం నిత్యవసరాలతో పాటు 300 మంది బాధితులకు పబ్బ గీత సహకారంతో అన్నప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవ సమితి సూర్యాపేట సభ్యులు, తెడ్ల ప్రభాకర్, గుండా ఉపేందర్, దొడ్డ లక్ష్మీనారాయణ, నూక రవిశంకర్, బుర్లే మధు, నాగు బండి లక్ష్మీకాంత్, మొరిశెట్టి జ్యోతి, పాలవరపు పూర్ణచందర్ తదితరులు ఉన్నారు.

## యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో భద్రతా చర్యలు బలంగా ఉండాలి.. ఎం ఎల్ ఏ - బి ఎల్ ఆర్



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి : దామరచర్ల మండలం యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉన్నత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బి ఎల్ ఆర్ మరియు మిర్యాలగూడ డి ఎస్ పి రాజశేఖర్ రాజు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అధికారులతో ఎం ఎల్ ఏ - బి ఎల్ ఆర్ మాట్లాడుతూ...

పవర్ ప్లాంట్ లో చోరీ జరగడం ఇది రెండవ సారి భద్రత కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారు.దీనికి కారణం అయిన ప్రతిఒక్కరిపై కఠినమైన చర్యలు తీసుకుంటాము అలాగే మరోసారి ఇలాంటి సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు బలంగా ఉండాలి అని అధికారులకు సూచించారు.ఇది ప్రభుత్వం ఖజానా అంటే ప్రజలది ప్రజల ధనాన్ని దొచ్చుకోకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులది అంటే మనదే.. గత పాలనలో జరిగిన పొరపాట్లను జరగకుండా. ప్రతిఒక్కరూ బాధ్యతగా ఉండాలని అన్నారు.మరో సారి ఇలాంటి ఘటనలు జరిగితే ప్రతిఒక్కరిపై తీవ్రమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పవర్ ప్లాంట్ ఎస్ సి , ఇతర ఉన్నత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మార్క్సిస్టు మావోపాధ్యాయుడు కామ్రేడ్ మావో ఆశయాలను సాధిద్దాం

### సిపిఐ (ఎం -ఎల్) న్యూడెమోక్రసి



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి: మార్క్సిస్టు మావో ఉపాధ్యాయుడు కామ్రేడ్ మావో 48 వ వర్ధంతి సందర్భంగా నూతనకల్ మండలం చిల్పకుంట్ల గ్రామంలో అమరవీరుల స్థూపం ముందు కామ్రేడ్ మావో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి .రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దింటి రంగారెడ్డి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచ చరిత్రలో అత్యంత ప్రభావంతమైన వ్యక్తులలో మావో ఒకరు అన్నారు .చైనాలో భూస్వామ్య విధానాన్ని రద్దు చేయుటకు కామ్రేడ్ మావో నాయకత్వంలో సుదీర్ఘ సాయుధ పోరాటం జరిగింది అని అన్నారు చైనాలో విప్లవాన్ని విజయవంతం చేయడంలో సోవియట్ యూనియన్ సహాయం తీసుకున్నాడు అని అన్నారు. చైనాలో మావో నాయకత్వంలో లాంగ్ మార్చ్ చేసి చరిత్రలో నిల్చున్నారు. విప్లవం విజయవంతమైన తర్వాత కూడా సాంస్కృతిక విప్లవాన్నీ కి పిలుపునిచ్చారు. పాత ఆచారాలు అలవాట్లు ఆలోచనలు సంస్కృతిలో తుది ముట్టించుట తీవ్ర కృషి చేశారు. చైనాలో కమ్యూనిస్టులు అధికారంలోకి వచ్చాక మావో ప్రపంచమంతట ఆయన ఆలోచనలు సుపరిచితం ఆయన అని కొనియాడారు. మావో ఆలోచనలు ఆచరిస్తూ ప్రజా ఉద్యమాలను తీవ్రతరం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి సుంకిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,చిల్పకుంట్ల గ్రామ కార్యదర్శి దగ్గుల మల్లయ్య, చీమల సోమయ్య, ముండ్ల మల్లయ్య,యలమకంటి సత్తయ్య, పులుసు రాములు, కట్ట సేనారెడ్డి,యలమకంటి దినేష్, జటంగి శేఖర్, దశరథ, తదితరులు పాల్గొన్నారు

## లారీ కిందకు దూసుకుపోయిన బైక్

**-ప్రమాదంలో ఇద్దరు యువకులు దుర్మరణం**

**-ఎలికట్ట చౌరస్తా వద్ద ఘటన.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** అతివేగంతో వెళ్లి రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొని ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగింది.ఫరూక్ నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామ శివారులో ఆదివారం అర్ధరాత్రి ఇద్దరు యువకులు బైక్ పై వస్తున్న క్రమంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీకొని యువకులు అక్కడికక్కడే మృతి చెందారు.ఘటన స్థలానికి పట్టణ సీఐ విజయకుమార్ చేరుకొని వివరాలను సేకరించారు.మృతదేహాలను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు...

## విఘ్నాలు తొలిగించి మంచిని పంచే దేవుడు వినాయకుడు



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** వినాయకుణ్ణి పూజించుట వల్ల విఘ్నాలు తొలిగి మంచి జరుగుతుంది అని అట్టి వినాయకుణ్ణి భక్తి స్రేద్ధలతో పూజించాలి అని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు. సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ,అధికారులు కలసి ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వొద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇ.ఇ. యం .కిరణ్ డి.ఇ. సత్యారావు, జూనియర్ అస్సిటెంట్ లు ఎండీ. గౌసుద్దీన్,ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్,ఇండ్ల మనోజ్, సీనియర్ అస్సిటెంట్ ఎస్ మాధవి, పార్వతమ్మ ,రేణుక , సిఏచ్ .పద్మ ,చెరుకు వేణు, నర్సింగ్ హరీష్, నాగరాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మించండి సారు

**- వర్షం పడితే రాకపోకలు బంద్**

**- అవస్థలు పడుతున్న మండల ప్రజలు**



**అక్షరవిజేత,మామడ :** మామడ మండలంలోని న్యూ లింగంపల్లి ,కొరటికల్ గ్రామాల మధ్యన ఉన్నటువంటి మత్తడి (బ్రిడ్జి) ఇటీవలె కురిసిన భారీ వర్షాలకు సిసి రోడ్డు కొట్టుకుపోయింది. దీనితో ఇరుగ్రామాల మధ్య రాకపోకలు బస్సు సేవలు నిలిచిపోయాయి. న్యూ లింగంపెల్లి నుండి కొరటికల్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలకు వెళ్ళేడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారు.. విద్యార్థులు ఈ భారీ వర్షాల నేపథ్యంలో దాదాపు మూడు కిలో మీటర్లు నడిచి వెళ్లవలసి వస్తుంది. జిల్లా అధికారులు స్పందించి తక్షణమే బ్రిడ్జిని పునరుద్ధరించగలరని గ్రామస్తులు కోరుతున్నారు.



## గిరిజనుల సమస్యల సాధనే సేవాలాల్ సేన ప్రధాన లక్ష్యం ధరావత్ రవీందర్ నాయక్

**-ఘనంగా సేవాలాల్ సేన 10వ ఆవిర్భావ దినోత్సవం**



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** గిరిజనుల సమస్యల సాధనే సేవాలాల్ సేన ప్రధాన లక్ష్యమని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ రవీందర్ నాయక్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర కో కన్వీనర్లు ధరావత్ రాజేష్ నాయక్, బానోతు బాలు నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ సంఘ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ్ నాయక్, రాష్ట్ర ఇంచార్జ్ మాలోతు సైదా నాయక్ నాయకత్వంలో అనేక గిరిజన సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని అన్నారు. అలాగే పదేళ్లుగా సేవాలాల్ సేన సాధించిన విజయాలను గుర్తు చేశారు. 500 జనాభా కలిగిన ప్రతి తండాను ప్రత్యేక గ్రామపంచాయితీలుగా గత ప్రభుత్వం ప్రకటించడం సేవాలాల్ సేన ప్రధాన విజయమని, అలాగే గిరిజన రిజర్వేషన్ ను 10 శాతం పెరగడం కూడా సేవాలాల్ సేన సాధించిన విజయమన్నారు. పొడుకో తోడు కార్యక్రమం ద్వారా పోడు భూములకు పెట్టాలిప్పియ్యడం కూడా సేవాలాల్ సేన విజయంలో అంతర్భాగమని ఆయన గుర్తు చేశారు. సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వం నిర్వహించడం వంటి కీలక విజయాల్లో సేవాలాల్ సేన ప్రధాన భూమిక పోషించిందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో కూడా సేవాలాల్ సేన అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో గిరిజనులు, గిరిజన మహిళలపై నిత్యం ఏదో ఒక చోట దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని వాటిని ప్రభుత్వం అరికట్టాలని, ప్రత్యేక చట్టం తీసుకొచ్చి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు.ప్రత్యేక ఎస్టీ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి నిధులు దారిమళ్లకుండా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు.సీఎంఓ పేషిలో ఓ గిరిజన అధికారిని నియమిస్తే గిరిజనుల సమస్యలు నేరుగా తీసుకెళ్లే అవకాశాలున్నాయన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతికి సెలవు దినం ప్రకటించి గతంలో కేటాయించిన నిధులకు బదులుగా రెట్టింపు నిధులను కేటాయించి మండల కేంద్రాలలో కూడా జయంతిని నిర్వహించుకునేలా ఆర్డర్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్లు బాలు నాయక్, రాజేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగు నాయక్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ మనోజ్ నాయక్, నాయకులు రాజశేఖర్ నాయక్,సేవ్యా నాయక్,హరీష్ నాయక్, సుమన్ నాయక్, తరుణ్ నాయక్ శ్రావణ్ నాయక్ చింటూ తదితరులు పాల్గొన్నారు.

## జన్మ నాది బ్రతుకంతా దేశానిది

**-తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలని కాంక్షించిన కాళోజీ.:వేముల సాంబయ్య గౌడ్.**



**అక్షర విజేత నర్సంపేట/**నా గొడవ రచనతో జీవితాన్ని సమాజానికి పంచిన కాళోజీ మహనీయుడు జన్మ నాది బ్రతుకంతా దేశానికి అని చెప్పి చాటిచెప్పిన మహాకవి డాక్టర్ కాళోజి నారాయణరావు అని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ కార్యాలయంలో కాలోజి నారాయణరావు జయంతి వేడుకలు ఇంచార్జ్ కమిషనర్ ఈ.జోనః ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ పాల్గొని మాట్లాడుతూ కాలోజీ నారాయణరావు నిరంతరం పేద ప్రజల పక్షాన గలమెత్తి అణి జీవితం గురైన తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలని తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కాంక్ష కోసం పాటుపడ్డాడని తెలంగాణ ప్రత్యేక దేశం కావాలని 50 సంవత్సరాల క్రితమే కోరుకున్న మహనీయుడని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గలమెత్తి కలం కదిపిన మహాకవి డాక్టర్ కాలోజి నారాయణరావుని కొనియాడారు వారి జన్మదిన సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఏఈ రాజేష్ కుమార్ ,శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు, ఆర్ ఐ జూలూరు కావ్య, అకౌంటెంట్ రజిని, సీనియర్ అసిస్టెంట్ కొట్టే భారతి, మేనేజర్ ఎర్రం రమేష్, బిల్ కలెక్టర్లు ఇలాసరపు నరేందర్, చంద్రమోహన్ ,డ్యాగల సురేష్ మాదాసి ప్రవీణ్, రమేష్,అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి విద్య, వైద్యం, రుణమాఫీ, వరద నష్టం, రెవెన్యూ, ధరణి తదితర సమస్యల ఫిర్యాదులను ఆమె స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న సమస్యల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అనంతరం పెండింగ్లో ఉన్న శాఖల వారీగా దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు.ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డిఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ ఉద్యమంలో ప్రజాకవి కాళోజీ చేసిన కృషి మరువలేనిది



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తన రచనలు, సాహిత్యం ద్వారా తెలంగాణ ప్రజానీకానికి ఉద్యమ పాఠాలు నేర్పిన గొప్ప వ్యక్తి కాళోజీ అని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, భారత స్వాతంత్ర్య ఉద్యమం, ఆనాటి నిజామ్ నిరంకుశ పాలన కు వ్యతిరేఖంగా ఎన్నో ఉద్యమాలు చేశారని తెలిపారు. కాళోజీ జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపు కోవడం గొప్ప విషయమని అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. దీనివల్ల మహనీయుల చరిత్రను నేటి తరాలకు అందించినవారిమవుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి, డీఆర్డీఓ విజయలక్ష్మి, డీఎంహెచ్వో రాజేందర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారి రాజేశ్వర్ గౌడ్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, డీఏఓ అంజి ప్రసాద్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ గోపాల్, కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుక్కలు భౌబోయ్..కుక్కలు..!

-ఏ గల్లీలో చూసిన దజన్ల కొద్ది తిరుగుతున్న కుక్కలు
-భయం గుప్పెట్లో మండలంలోని ప్రజలు
-స్కూల్ విద్యార్థులకు పొంచి ఉన్న ప్రమాదం
-వీధి కుక్కలను బంధించి..ప్రజలకు రక్షణ కల్పించాలి



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో వీధి కుక్కలు ఏ గల్లీలో చూసిన దజన్లకొద్దీ కలియ తిరుగుతూ, స్వైరవిహారం చేస్తున్నాయని, బాటసారులను, బైకర్లను, ఆయా గ్రామాల ప్రజలను సైతం భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. అదేవిధంగా ఒంటరిగా కనిపించిన వ్యక్తులను, స్కూల్ పిల్లలను తరుముతూ..ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. పలుమార్లు ముకుమ్మడిగా దాడులు చేస్తూ..భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. స్కూల్ కు వెళ్లే విద్యార్థులు వీటిని చూసి స్కూల్ కు వెళ్లడానికి జంకుతున్నారు. బాల బడికి వెళ్లే చిన్నారులకు వీటి వల్ల ప్రమాదం పొంచి ఉంది. వీధి కుక్కలు రాష్ట్రంలో అనేకచోట్ల పసిపిల్లలను పొట్టనపెట్టుకున్న సంఘటనలను గుర్తు చేసుకుంటే పసిపిల్లల తల్లిదండ్రుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఈ వీధి కుక్కలు ఎప్పుడు ఎవరిని కబలిస్తాయోనని పసిపిల్లల తల్లిదండ్రులు, ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విచ్చలవిడిగా సంచరిస్తున్న ఈ వీధి కుక్కలను ఇలాగే వదిలేస్తే భారీ మూల్యాన్ని చెల్లించుకోవలసి వస్తుందని, ఎవరికి ఏ హాని జరగకముందే వీటిని బంధించి ప్రజలకు రక్షణ కల్పించాల్సిందిగా మండలంలోని ప్రజలు సంబంధిత అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

## శివంపేట మండలంలో టి పి టి ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం!

### మండల బాధ్యులు సంతోష్ కుమార్ , నారాయణ గౌడ్.!!



**అక్షర విజేత ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలో టి పి టి ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర కౌన్సిలర్ రాజేంద్రప్రసాద్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. శివంపేట మండల బాధ్యతలను వరిగంటి సంతోష్ కుమార్ గుప్తా కు నారాయణ గౌడ్ కు మరియు ఎం సింహంకు మండల బాధ్యతలు అప్పగించారు. అనంతరం టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి మరియు రాష్ట్ర కౌన్సిలర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయులకువెంటనే పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని మరియు సిపిఎస్ రద్దు చేయాలని అదేవిధంగా 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని టి పి టి ఎఫ్ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయి స్థానం పొందిన ప్రజాకవి



**అక్షర విజేత నర్సంపేట/** ఖానాపురం మండల కేంద్రంలో స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసిన మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి
తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు. ఈ సంధర్భంగా జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం,తన వ్యాసాలు, రచనల ద్వారా ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయునికి భారత రాష్ట్ర సమితి పార్టీ పక్షాన నివాళ్లు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే సతీమణి



**అక్షర విజేత నిజాంసాగర్** జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు సతీమణి తోట అర్చన నిజాంసాగర్ ప్రాజెక్టును సందర్శించారు. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షానికి వస్తున్న భారీ నీటి ప్రవాహానికి నిజాంసాగర్ ప్రాజెక్టు ఐదు గేట్లను ఎత్తి మంజీరా నదిలోకి నీళ్లను విడుదల చేయడంతో ప్రాజెక్టుకు సందర్శకుల తాకిడి ఎక్కువైంది.

సందర్శనకు వచ్చిన ఆమె మాట్లాడుతూ నిజాంసాగర్ ప్రాజెక్టు మూడు రాష్ట్రాలకు సరిహద్దుగా ఉండడంతో ఇక్కడకు సందర్శకులు ఎక్కువగా వస్తుంటారన్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అలాగే గేట్ల కింది భాగంలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉంటుందని, అక్కడకి సందర్శకులను వెళ్లకుండా ప్రమాదాల బారిన పడకుండా ఉండే విధంగా పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు.

నిజాంసాగర్ ప్రాజెక్టు పైనకి సందర్శకులకు అనుమతులు ఇవ్వడం లేదని కొందరు ఆమె దృష్టికి తీసుకుపోగా దీని విషయమై అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. చర్యలు తీసుకునే విధంగా ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని పర్యాటకులకు ఆమె సూచించారు. ఈమె వెంట నిజాంసాగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్, మాజీ జెడ్పీటీసీ చీకోటి జయ ప్రదీప్, కిషోర్, రాహుల్, గాండ్ల రమేష్, రాము రాథోడ్ వివిధ శాఖలకు చెందిన అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో వినాయక ప్రత్యేక పూజలు

### -అడ్డ యూత్ రాచకొండ శివకుమార్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి** అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో వినాయక మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాధునికి ఘనంగా పూజలు ప్రారంభించినారు నవరాత్రులు తొమ్మిది రోజులు ఘనంగా పూజలు నిర్వహించనున్నారు అడ్డ యూత్ కస్తూరి బజార్ కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో వినాయకుని మండపాల వద్ద సోమవారం ఘనంగా పూజలు నిర్వహించినారు కార్యక్రమంలో కస్తూరి బజార్ కాలనీలో, వీధిలో, వద్ద కేంద్రం వద్ద, అర్చకులు ఇరు వంటి రాచకొండ శివకుమార్ అడ్డ యూత్ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో రాచకొండ శివకుమార్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అంగన్వాడీ 6 కేంద్రంలో పోషన్ మహోత్సవం



**అక్షర విజేతసూర్యాపేట ప్రతినిధి** నేరేడుచర్ల లో అంగన్వాడీ-6 కేంద్రంలో పోషన్ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల కు ప్రతి నిత్యం పోషకాలతో కూడిన ఆహారం, చిరుధాన్యాలను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తాల్లురి సాయి వార్డు ఆఫీసర్ కె, గోపీనాద్, ఏఎన్ఎంలు సునీత ఆశ వర్కర్ ఎశోద , ఆర్పీలు నాగలక్ష్మి అంగన్వాడీ టీచర్ వై సరిత ఆయా పద్మ మరియు గర్భిణీలు, బాలింతలు అదేవిధంగా 7 నెలల నుండి 3 సంవత్సరాలలోపు తల్లులు పిల్లలు ఫ్రీ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.

## షీ టీమ్స్ టి సేఫ్ యాప్ నూతన చట్టాలపై అవగాహన సదస్సు




**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సూర్యపేట షీ టీం ఎస్ఐ నీలిమ ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలో ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రి నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఐ నీలిమ, ఆసుపత్రి నందు సేవలు అందించే మహిళా సిబ్బందికి నూతనంగా ప్రవేశెట్టిన చట్టాల గురించి షీ టీమ్స్, మహిళల భద్రత మరియు,రక్షణ మరియు టి సేఫ్ యాప్ ను ప్రతి మహిళ సెల్ లో టి సేఫ్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఉండాలని తెలిపినారు.

ఈ కార్యక్రమంనకు షీ టీమ్స్ ఏఎస్ఐ కృష్ణమూర్తి, మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణీ రద్దు

– జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** తెలంగాణ ప్రభుత్వం ప్రజలు అర్జీలను స్వీకరించేందుకు ప్రతి మంగళ, శుక్రవారాల్లో మహాత్మ జ్యోతిబా పూలే ప్రజా భవన్ బేగం పేట, హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అర్జీదారులకు అర్జీ దారులకు తెలియజేస్తూ 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో నిర్వహించనున్న ముఖ్యమైన సమావేశాల కారణంగా మార్పులు వచ్చాయని మంగళవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేయడం జరిగిందని, ఈ సందర్భంగా అర్జీదారులందరూ ఈ మార్పును గమనించి, మంగళవారంనకు బదులుగా బుధవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సెయింట్ ఆర్నాల్డ్ పాఠశాలలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**అక్షర విజేత పటాన్చెరువు** కాళోజి జయంతిని పురస్కరించుకొని రాంచంద్రపురం పట్టణంలోని జ్యోతి నగర్ లోని సెయింట్ ఆర్నాల్డ్ పాఠశాలలో కాళోజి జయంతి వేడుకలను పాఠశాల నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ జో పాస్టన్ మాట్లాడుతూ కాళోజి నారాయణరావు జీవిత చరిత్రను ప్రతి ఒక్కరం తెలుసుకోవాల్సిన అవసరం ఎంత ఉందని అదేవిధంగా కాళోజి అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు. తెలంగాణ తొలి పొద్దు కాళోజి పద్మ విభూషణ్ పొందిన బహుముఖ ప్రజ్ఞానశాలి ఉద్యమ జీవించిన ప్రజా కవి కాళోజి నారాయణరావు గారి జయంతి సందర్భంగా సెయింట్ ఆర్నాల్డ్ పాఠశాల యందు తెలంగాణ భాష దినోత్సవం అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారని శైలజ తమ పాఠశాల తెలుగు ఉపాధ్యాయులైనట్టి నిర్మల వెంకటరమణ గాయత్రి మానస లతోపాటు రాజ్ పాల్ మరియు సామ్యూల్ ఆధ్వర్యంలో తెలంగాణ భాష దినోత్సవం గురించి విద్యార్థులకు కమనీయంగా వివరించడం జరిగింది.

# దోమతెరలు పంచుతున్న టిడిపి సీనియర్ నాయకులు కొర్లపాటి అన్నవరం



**గోపాలపురం మండలం అక్షర విజేత,** గోపాలపురం మండలం పెద్దాపురం గ్రామంలో దోమతెరలు పంపిణీ చేస్తున్న టిడిపి సీనియర్ నాయకులు కొర్రలపాటి అన్నవరం గారు. పెద్దాపురంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం 9 గంటలకు వారి చేతుల మీదగా గ్రామంలో ఉన్న ప్రజలకు దోమతెరలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారీ వర్షాలకు వాతావరణంలోని మార్పులకు ప్రజలు అనారోగ్యం పాలు కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు

# వాణి లో షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన : ఎస్సై రవీందర్



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఎస్సై రవీందర్ పట్టణంలోని వాణి లో షీ టీమ్స్, సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థిని, విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.

ఎస్ ఐ రవీందర్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో షి టీమ్స్ సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే కాలేజి లో హాస్టళ్లు మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నెంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. టీ సేఫ్ యాప్ పై మహిళలు అవగాహన కలిగియుండాలని అన్నారు

వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు



యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డ్లు పెట్టుకోవాలని అన్నారు

అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని విద్యార్దులకు అవగాహన కల్పించారు

ఈ కార్యక్రమం నందు వాణి హై స్కూల్ ప్రిన్సిపల్ సీతారాంరెడ్డి, పోలీస్ సిబ్బంది ఏ ఎస్ ఐ సైదులు కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, క్రిష్ణ, నాగార్జున,చారి, మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్బీఐ 90వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆటల పోటీలు

**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** దేశంలోనే అతిపెద్ద బ్యాంక్ అయినా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90 వ వసంతంలో అడుగుపెడుతున్న శుభసందర్భంలో ఆర్బిఐ క్విజ్ పోటీలను అండర్ గ్రౌండ్ 25 సంవత్సరాల లోపు యువకులకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా విశేషమైన బహుమతులను అందిస్తున్నది. ఈ పోటీలు జిల్లా, రాష్ట్ర, జోనల్ మరియు జాతీయ విభాగాల్లో నిర్వహిస్తున్నట్లు లీడ్ డిస్టిక్ మేనేజర్ బి. రామ్ గోపాల్ మహాత్మ జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాల (పురుషులు) చించోలి ఎక్స్ రోడ్ నిర్మల్ లో సదస్సు నిర్వహించి యువకులకు అవగాహన కల్పించారు. యువకులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడం ఈ పోటీ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు బి.హుస్సేనప్ప, అధ్యాపక బృందం పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# దుష్ప్రచారాలు మానుకోవాలి.. హెచ్చరిస్తున్న కాంగ్రెస్ నేతలు



**అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి :** అసత్యాలు మాట్లాడితే ఖమ్మం లో జరిగిన విధంగానే కోదాడలో జరుగుతుందిఐదు సంవత్సరాలలో నీవు తెచ్చిన నిధులు 8 నెలల్లో మేము తెచ్చిన నిధుల్లో 50% ఉన్న ముక్కు నెలకు రాస్తాం అనవసరమైన ఆరోపణలు మానుకొని ప్రతిపక్షంగా మీ కర్తవ్యాన్ని నిర్వర్తించాలి .70 వేల ఓట్లతో ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక అసత్య ఆరోపణలు

ఆచితూచి మాట్లాడితే మంచిదని మాజీ ఎమ్మెల్యే బొల్లంను హెచ్చరించిన కాంగ్రెస్ నేతలు వరద బాధితులకు ముంపు గ్రామాల ప్రజలకు ఏ ఆపద వచ్చినా మేమున్నామంటూ భరోసా కలిపిస్తూ గత పది రోజులుగా తిరుగుతున్న మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే బొల్లం చేసిన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.మోతే లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి తో సమావేశం ఏర్పాటు చేసి వరదలో మృతి చెందిన వారికి 5 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం నుంచి పరిహారం అందించిన ఉత్తమ్ పద్మావతి రెడ్డిని విమర్శించడం అర్ధరహితం అన్నారు. అధికారులు ఇప్పటికే ఇల్లు కూలిపోయిన, పొలాలు మునిగిన, వారికి పరిహారం అందించేందుకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని గ్రామాల్లో వరద బాధితులకు నిత్యవసరాలు అందిన మాట వాస్తవం కాదా అన్నారు.మీ హయాంలో ప్రజాప్రతినిధులకు పదవులు ఇచ్చి ఉత్సవ విగ్రహాలుగా మార్చి అవమానించింది నిజం కాదా అన్నారు. మా నాయకులు, ప్రజా ప్రతినిధులు అధికారులు నిద్రాహారాలు మాని సహాయక చర్యలో నిమగ్నం అయ్యారని మా నాయకులను చూసి బొల్లం నేర్చుకోవాలన్నారు. ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఏమి చేయలేక 70 వేల ఓట్లతో ప్రజలు ఇచ్చిన తీర్పును జీర్ణించుకోలేక ఇంట్లో కూర్చొని అసత్యాలు మాట్లాడడం సరికాదన్నారు.ఐదు సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధికి నీవు తెచ్చిన నిధులు 8 నెలలలో మా నాయకులు తెచ్చిన నిధుల్లో 50% ఉంటే ముక్కు నెలకు రాస్తామన్నారు.అనవసరమైన ఆరోపణలు మానుకొని ప్రతిపక్షంగా మీ కర్తవ్యాన్ని నిర్వర్తించాలి లేనియెడల ఖమ్మంలో మీ నాయకులపై జరిగిన విధంగా కోదాడలో జరుగుతుందని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌన్సిలర్లు గంధం యాదగిరి, వంటి పులి శ్రీను, వెంకట్, ఖదీర్ పాషా, చందు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు సహాయ చర్యలు





**గోపాలపురం మండలం అక్షర విజేత,** మానవత స్వచ్ఛంద సేవా సంఘం ఆధ్వర్యంలో విజయవాడ ప్రజలకు సహాయ చర్యలు చేపట్టడం జరిగింది. మానవత స్వచ్ఛంద సేవ సంస్థ మండల చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు గారు పిలుపుమేరకు మండల అధ్యక్షుడు పప్పు సత్య కృష్ణారెడ్డి గారి ఆధ్వర్యంలో గోపాలపురం మండలం అన్ని గ్రామాల నుండి విరాళాలు సేకరణ చేసి,,, నిల్వ ఉండేలా నిరాశ్రయులకు ఉపయోగపడే ఆహార పదార్థాలు వారికి అవసరమయ్యే దుప్పట్లు చీరలు, లుంగీలు మరియు బట్టలు సుమారు మూడు లక్షల రూపాయల విలువైన సామాగ్రి గోపాలపురం మండలం నుండి మానవత సభ్యులు విజయవాడకు వెళ్లి లేరుగా బాధితులకు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న మరియు విరాళాలు సేకరణ సహకరించిన మానవతా సభ్యులందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. నిన్న విజయవాడలో జరిగిన బాధితులకు అవసరమయ్యే సామాగ్రి అందించే కార్యక్రమంలో గడా జోగేంద్ర ప్రసాద్ గారు, (ట్రెజరర్), నెల్లి చంద్రశేఖర్ గారు, (వైస్ చైర్మన్), సభ్యులు ముప్పున కృప, వరప్రసాద్ గారు, సిఆర్పి నాగరాజు పాల్గొనడం జరిగింది. వీరందరికీ పేరుపేరునా గోపాలపురం మండలం మానవతా చైర్మన్ మరియు సభ్యులు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# మానవసేవయే..మాధవ సేవగా.. ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

**-ప్రయాణికుల సౌకర్యార్థం 5 బెంచీల ఏర్పాటు**




**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** మానవసేవయే..మాధవ సేవగా..ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ పనిచేస్తుంది. ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ ప్రయాణికుల సౌకర్యార్థం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 5 బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అయిలి మారుతీ విలేకరులతో మాట్లాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని 100 పడకల ఆసుపత్రి, జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వందలాది మంది వస్తుండడంతో..బస్ షెల్టర్ వద్ద ప్రయాణికులు కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా ఇటీవల ఒక వృద్ధురాలు బస్సు షెల్టర్ వద్ద నిలబడి కళ్ళు తిరిగి పడిపోవడం తనను కలచివేసిందని, దీంతో పేద ప్రజలకు సేవ చేయడంలోనే దైవత్వం దాగి ఉందని భావించిన..తాను ప్రజల సౌకర్యార్థం తన సొంత ఖర్చులతో 5 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీని అభినందిస్తున్నారు.

# డివైడర్ మధ్యలో నిలిచిపోయిన భారీ వాహనం

**-రాజీవ్ రహదారి ఇరువైపులా స్తంభించిన ట్రాఫిక్**



**అక్షర విజేత కొండపాక** భారీ వాహనం దుద్దెడ శివారులో యూటర్న్ తీసుకుంటుండగా డివైడర్ మధ్యలో నిలిచిపోయింది. దాంతో రాజీవ్ రహదారిపై ఇరు ప్రక్కల వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. హైదరాబాద్ వైపు నుంచి సిద్దిపేట వైపు వెళ్తున్న భారీ లారీ బందారం వెళ్లేందుకు దుద్దెడ దాటిన తర్వాత యూటర్న్ తీసుకుంటుండగా డివైడర్ పైకి వెళ్లి టైర్లు ఇరుక్కుపోయి నిలిచిపోయింది.దాంతో రెండు వైపులా రోడ్డుకు అడ్డంగా వాహనం నిలిచిపోవడంతో రాజీవ్ రహదారిపై వెళ్తున్న ఇరువైపుల వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సుమారు అరగంట పాటు ఎటు రెండు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.టోల్ ప్లాజా వారికి సమాచారం ఇవ్వడంతో కంటైనర్ తెచ్చి రోడ్డుకు అడ్డంగా ఉన్న లారీని తొలగించారు.

# తన భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారు న్యాయం చేయండి

**-సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఇద్దరు పిల్లలతో మహిళ దీక్ష**



**అక్షర విజేత నిజాంసాగర్** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోని కౌలస్ గ్రామానికి చెందిన పూజ భూమికి వారసులు ఉండంగా కూడా కొంతమంది ఎవరూ లేరు అంటూ తప్పుడు రికార్డు చూపి భూమిని అక్రముగా పట్టా చేసుకొని భూమిని అనుభవిస్తున్నారని ఓ మహిళ ఇద్దరు పిల్లలతో కలిసి కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయం ముందు దీక్షకు దిగారు. వివరాల్లోకి వెళ్తే జుక్కల్ మండలం కౌలాస్ గ్రామానికి చెందిన పూజ , ఆమె తల్లిదండ్రులకు చెందిన భూమిని ఒక వ్యక్తి అక్రమంగా పట్టా చేసుకుని అనుభవిస్తున్నాడని ఆమె సోమవారం దీక్షకు కూర్చున్నారు. తండ్రి మరణాంతరం 2018లో తల్లి కూడా చనిపోయింది తల్లి పేరు మీద ఉన్న భూమి వారసురాలైన పూజ పేరు మీద రెవెన్యూ అధికారులు చేయవలసి ఉండగా, పూజ ఆ సమయంలో మైనర్ ఉండడం వల్ల ఎకరం మూడు గుంటల భూమిని పట్టా చేసే అధికారం లేదని, ఒక వ్యక్తితో రెవెన్యూ అధికారులు కుమ్మక్కై ఆ భూమిని ఒక వ్యక్తి పేరు మీద పట్టా చేసి పెట్టారు. ఇప్పుడు ఆ భూమి ఇవ్వాలని పూజ అధికారులకు మొరపట్టుకున్నప్పటికీ అధికారులు కరుణించకపోవటంతో న్యాయం కోసం సబ్ కలెక్టర్ కార్యాలయం మెట్లు ఎక్కవలసన పరిస్థితి తీసుకువచ్చారు జుక్కల్ రెవెన్యూ అధికారులు. ఇద్దరు పిల్లలతో పూజ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బయట దీక్షకు కూర్చున్నారు. తన సమస్యలు చెప్పుకోవడానికి వస్తే సబ్ కలెక్టర్ అందుబాటులో లేకపోవడం నిరాశగా వెళ్లిపోయింది. తన భూమి తనకు వారు రోజుల్లో తన పేరు మీద పట్టా కాకుంటే సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆమరణ దీక్షకు చేస్తానని పూజ హెచ్చరించారు. ఈ విషయంపై జుక్కల్ తాసిల్దార్ హిమబిందువివరణ కోరగా తన వద్దకు ఎవరూ రాలేదని, వస్తే పూర్తి వివరాలు విచారించి న్యాయం చేస్తానని తాసిల్

# కొండపాక బాలుర ఉన్నత పాఠశాలలో కాలోజి జయంతి వేడుకలు

**-కాళోజి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి**

**-సిద్దిపేట డిఇఓ శ్రీనివాసరెడ్డి**



**అక్షర విజేత కొండపాక** కాళోజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సిద్దిపేట విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు.. కొండపాక బాలుర ఉన్నత పాఠశాలలో కాలేజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. పాఠశాల ఆవరణలోఉన్న బడి తోటను, ఇంకుడు గుంతను, వర్మీ కంపోస్ట్ తయారు చేసే విధానాన్ని పరిశీలించారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్, పిడి నర్రా భాస్కర్ రెడ్డి , ఉపాధ్యాయులు తిరుపతి శోభ రాణి , పాఠశాల ఏపీసీ చైర్మన్ భూలక్ష్మి రమేష్ పాల్గొన్నారు.

## ప్రతి మంగళవారం రాష్ట్రస్థాయి

# ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ



**అక్షర విజేత సిద్దిపేట** ఈ కార్యక్రమంలో అర్జీదారులకు తెలియజేయునది 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో మహాత్మ జ్యోతి బా పూలే ప్రజా భవన్ లో నిర్వహించబడే ముఖ్యమైన సమావేశాల కారణంగా 10 తారీకు09నెల మంగళవారం రోజున నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమం 11 తారీకు.09 నేల బుధవారానికి వాయిదా వేయబడిందని,ఈ కార్యక్రమంలో అర్జీదారులందరు ఈ మార్పును గమనించి10 తారీకు.09 నెల మంగళవారం కు బదులుగా 11 తారీకు.09 నెల. బుధవారం నాడు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.

# బాల రామ జయంతి ఉత్సవాలు

**-భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ**



**అక్షర విజేత కొండపాక** బలరామ జయంతి సందర్భంగా ఆవిష్కరణ

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బలరామ జయంతి సందర్భంగా రైతులు రైతు జండా ఆవిష్కరించారు .భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో ఉదయం రైతులు వ్యవసాయానికి మూలపురుషుడైన బలరామ జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరించారు. మండల పరిధిలోని వెలుకట్ట చౌరస్తా. బందారం. అంక్కిరెడ్డిపల్లి తదితర గ్రామాలలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలలోని రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి కి వచ్చే అర్జిదారుల ఆశలను వమ్ము చేయవద్దు



**అక్షర విజేత సిద్దిపేట** ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు నేరుగా విన్నవించి పరిష్కరించుకోవడానికి అర్జిదారులు ఎంతో ఆశతో కార్యలయంకి వస్తారని వారందరికీ న్యాయం చేయడం అధికారులుగా మన కర్తవ్యం అని జిల్లా అధికారులకు తెలిపారు. అర్జిదారుల నుండి తీసుకున్న ఫిర్యాదులు త్వరగా పరిష్కరించి నివేదిక అందించాలి. అర్జిదారులకు ప్రజావాణి కార్యక్రమం పైన నమ్మకం పెరిగిందని క్రమక్రమంగా అర్జిదారుల సంఖ్య పెరుగుతుం డడంతో అధికారులు ఎంతో ఉత్సాహం తో పనిచేయ్యాలన్నారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇండ్లు, ఆసరా పింఛన్లు మరియు ఇతరత్రా మొత్తం కలపి 33 దరఖాస్తులు అందాయని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద పర్యాటకులకు పార్కింగ్ సమస్య ఉండడం స్థలాన్ని పరిశీలించడం జరిగింది

### -పార్కింగ్ స్థలాన్ని పరిశీలించిన మాజీ జెడ్పిటిసి జై ప్రదీప్



**అక్షర విజేత నిజాంసాగర్** నిజాంసాగర్ మండల కేంద్రంలోని ప్రాజెక్టు వద్ద పర్యటకులకు పార్కింగ్ సమస్య ఉండడంతో నిరాశ చెందిన పర్యాటకులు. ఇది తెలుసుకున్న నిజాంసాగర్ మండలం మాజీ జెడ్పిటిసి జయ ప్రదీప్ , మరియు నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ పై అధికారులతో మాట్లాడి పార్కింగ్ ప్లేస్ ను పరిశీలిస్తున్న, నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మరియు నిజాంసాగర్ ఎంపీడీవో నాగేశ్వరరావు ఏపీవో నిజాంసాగర్ జడ్పిటిసి జై ప్రదీప్ స్థలాన్ని పరిశీలించడం జరిగింది

# జిల్లా పోలీస్ కార్యాలయం సూర్యాపేట



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** త్రాగునీటి లో గణేష్ విగ్రహాలు నిమర్జనం చేయవద్దు.సాగర్ కెనాల్, శ్రీరామ్ సాగర్ కెనాల్ లలో నిమర్జనం చేయొద్దు.స్థానికంగా ఉన్న చెరువులు, కుంట లలో నిమర్జనం చేసుకోవాలి.ప్రమాదాలకు దూరంగా ఉండాలి.సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, ప్రతి మండపాన్ని గ్లోబల్ జియో ట్యాగింగ్ చేసి పర్యవేక్షణ చేస్తున్నాము అని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అన్నారు. త్రాగునీటి అవసరాల కోసం ఉపయోగించే నీటిలో గణేష్ విగ్రహాలు నిమర్జనం చేయవద్దు, ముఖ్యంగా సాగర్ కాల్వ, శ్రీరామ్ సాగర్ కాల్వల్లో విగ్రహాలు నిమర్జనం చేయవద్దు అని ఎస్పి కోరారు. గణేష్ విగ్రహాల తయారీలో ఉపయోగించే పి ఓ పి రంగుల వల్ల నీరు కలుషితమై ప్రజల ఆరోగ్యాలకు హని కలిగే అవకాశం ఉన్నది అన్నారు. గ్రామాలు, పట్టణాలు, కాలనీల్లో ఏర్పాటు చేసే గణేష్ విగ్రహాలను స్థానికంగా అందుబాటులో ఉండే చెరువులు, కుంట లలో నిమర్జనం చేసుకోవాలి అని కోరారు. నిమర్జనం కోసం వాహనాల్లో ఎక్కువ దూరం ప్రయాణం చేయడం కూడా ప్రమాదకరమైనది అని అన్నారు. నిమర్జనం సమయంలో పిల్లలను, మహిళలను, వృద్ధులను వాహనాల్లో ఎక్కించవద్దు, డీజే లు ఉపయోగించవద్దు, బాణాసంచా కాల్చవద్దు అని ఎస్పి కోరారు.

# కాళోజీ నారాయణరావు జయంతి, పూలమాల వేసి నివాళులర్పించిన చర్లపల్లి వెంకటేష్ గౌడ్



**అక్షర విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది:** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా , మొగుళ్లపల్లి మండల కేంద్రంలోలి గ్రామపంచాయతీ ఆవరణంలో కాలోజి నారాయణరావు ఫోటోకు పూలమాలవేసి నివాళు లర్పించిన, యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్ గౌడ్,,, ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు.9,19,14, కర్ణాటక బీజాపూర్ లోని, రట్టి హెూలిలో జన్మించారని కాళోజీ,అసలు పేరు రఘువీర్ ,నారాయణ లక్ష్మీకాంత్ శ్రీనివాస రాం, రాజా, కాళోజి ముద్దుగా పిలుచుకునేవారు కాళోజీ జయంతిని,, తెలుగు భాష దినోత్సవం గా కూడా జరుపుకుంటారు తెలుగు హిందీ ఉర్దూ మరాఠీ కనడం ఇంగ్లీష్ భాషలో మంచి రచయితలుగా ప్రఖ్యానించారు,కాలోజీ తన కవిత్వంతో,, తెలంగాణ ను నిద్రలేపిన, ప్రజా కెరాటం,, తెలంగాణ తొలి పొద్దు కాళోజి, అని అన్యాయం మీద కవిత్వం రూపంలో తిరుగుబాటు చేయడమే కాదు, బాధితుల పక్షాన నిలబడి ధైర్యం నింపిన దిశాలి , అన్యాయం ఉన్న ఉన్న కాడ, ఎదిరించే వాడు,వారి గొడవ అనుకోనినా గొడవకు తృప్తిపడే వాడను, దోపిడీ చేసే ప్రాంతంలోనూ ప్రాంతం దాకా తరిమికొడతాం, ప్రాంతం వాడే దోపిడి చేస్తే ప్రాణాలతో పాతర వేస్తాం కాలోజి నారాయణరావు కవిత్వంలో ఆయన రూపకల్పన చేశారని వెంకటేశులు గౌడ్ అన్నారు ,పంచాయతీ కార్యదర్శి నరేష్, మాట్లాడుతూ తెలంగాణ జీవిత చలన శైలి గొంతుక కాలోజి పుట్టుక చావు కాకుండా బ్రతకంత తెలంగాణ ఇచ్చిన మహనీయుడని ఆయన అన్నారు కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి సునీల్ , నరహరి సమ్మిరెడ్డి, గ్రామపంచాయతీ కారోబార్ అబ్బు , గ్రామ ప్రజలు,గ్రామపంచా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలుగు భాష దినోత్సవం"తెలంగాణ ఉద్యమంలో ప్రజాకవి కాళోజి చేసిన కృషి మరువం.. మరువలేనిది"

**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:** ఆదిలాబాద్ కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాలలో సోమవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు 110వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోవర్ధన్,వైస్ ప్రిన్సిపాల్ సురేష్ మరియు పలువురు తెలుగు భాషా పండితులు శ్రీలత, పనిందర్ గౌడ్ , ఓదెన్న రాజు మాట్లాడుతూ, కాళోజి నారాయణరావు జయంతిని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవాలని గర్వించదగ్గ విషయం.... బడి పలుకుల భాష... బతుకు కి బాటలాంటివి... కానీ.. పలుకు బడుల భాష... జీవ భాష... మాండలిక భాష భాష మంచి జీవ భాష... అనడంలో అతిశయోక్తి లేదు... కాళోజి గారు ప్రస్తుతం మన మధ్య లేకపోయినా... ఆయన భాషతో మనం పలుకులు నిత్యం ఆయన్ని స్మరిస్తున్నాయి.తన రచనలు, సాహిత్యం ద్వారా తెలంగాణ ప్రజానీకానికి ఉద్యమ పాఠాలు నేర్పిన గొప్ప వ్యక్తి కాళోజీ అని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం, భారత స్వాతంత్ర్య ఉద్యమం, ఆనాటి నిజామ్ నిరంకుశ పాలన కు వ్యతిరేఖంగా ఎన్నో ఉద్యమాలు చేశారని తెలిపారు. కాళోజీ జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపు కోవడం గొప్ప విషయమని అన్నారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయమని తెలిపారు. దీనివల్ల మహనీయుల చరిత్రను నేటి తరాలకు అందించినవారిమవుతామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధ నేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ వైస్ చైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నిక సంగెం, రవీందర్ గౌడ్

### -ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు





**అక్షరా విజేత, తాండూరు** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబి వైస్ చైర్మన్ గా ఎస్, రవీందర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి శర్మ ప్రకటించారు. ఈ సందర్భంగా తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోమవారం డీసీసీబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య చైర్మన్లు మాజీ ఎంపీపీలు మాజీ జెడ్పిటిసిలు డైరెక్టర్లు అందరి సమక్షంలో వైస్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన పత్రాన్ని ఎస్, రవీందర్ గౌడ్ కు అందించారు. ఈ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మాట్లాడుతూ ముందుగా రవీందర్ గౌడ్ శుభాకాంక్షలు తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రైతులకు క్రాప్ లోన్లు ఇచ్చే ఆదుకునేందుకు సహకార సంఘం బ్యాంకులు ముందు ఉంటాయని చైర్మన్లు అధికారులు రైతులకు సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్, రవీందర్ గౌడ్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని నిరంతరం రైతులకు అందుబాటులో ఉండి సేవా చేస్తామని ప్రకటించారు. రైతుల అభివృద్ధితో పాటు బ్యాంకు లో అన్ని విధాల రైతులకు సహకరించేందుకు అధికారులు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, యాలాల మాజీఎంపీపీ కరణం పురుషోత్తం రావు, మార్కెట్ కమిటి చైర్మన్ సాయిపూర్ బాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఉత్తమ్ చంద్, పీఏసీఎస్ చైర్మన్లు ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకట్రామ్ రెడ్డి, వైస్ చైర్మన్లు అజయ్ ప్రసాద్, కోట్ పల్లి మార్కెట్ కమిటి చైర్మన్ అంజయ్య, బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ జి మాధవరెడ్డి, తాండూరు మాజీ చైర్మన్ వడ్డె శ్రీనివాస్, నాయకులు జీ.రాందాస్, పిన్నేముల మహిపాల్ రెడ్డి, కొమ్ము గోపాల్ రెడ్డి, డీవై నర్సింలు, మాజీ ఎంపీపీ శరణు బసప్ప, మాజీ ఎంపీటీసీలు ఎం. రాజ్ కుమార్. మైనార్టీ నాయకులు అబ్దుల్ రవూఫ్, మసూద్, మున్సిపల్ కౌన్సిలర్ ప్రవీణ్ గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు విజయ్ భాస్కర్ రెడ్డి, అజ్మత్ అలీ, ఎల్మకన్నె పీఏసీఎస్ మాజీ సీఈఓ చంద్రారెడ్డి, సంఘం ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, డైరెక్టర్లు నెమలిగ సురేందర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, పెండా నర్సింలు, బుచ్చన్న, సర్పంచులు సంఘం మాజీ అధ్యక్షులు మేఘనాథ్ గౌడ్, మాజీ సర్పంచులు సాయిలు, ఎస్. పండరి, వడ్ల మల్లేశం, యువనాయకులు హరీశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు రవీందర్ గౌడ్ కు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు



# ప్రమాదం అంచున సెల్ఫీలు

**-నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద ప్రమాదం అంచిన సెల్ఫీలు దిగుతున్న యువకులు**

**-పట్టించుకోని పోలీసు అధికారులు**



అక్షర విజేత నిజాంసాగర్ నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో సందర్శించడానికి వచ్చిన పర్యాటకులు నిజాం సాగర్ ప్రాజెక్టును చూడడానికి వచ్చిన పర్యాటకులు ప్రమాదమంచినా సెల్ఫీ దిగుతున్నారు దిగువ నదిలో నీరు వదలడంతో ప్రాజెక్టు కింది భాగంలో ప్రమాదం అంచున్న సెల్ఫీలు యువకులు ప్రమాదం తెలిసిన సెల్ఫీలు ఉండడంతో అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు

# నాణ్యమైన చేప పిల్లల్ని ఇప్పించగలరు

**-మత్స్యశాఖ సమాఖ్య చైర్మన్,కమీషనర్ లను సన్మానించిన షాద్ నగర్ ముదిరాజ్ నాయకులు.**





అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో: గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం బాగా వర్షాలు కురిసి, చెరువులు కుంటలు జలకలను సంతరించుకున్నాయని,ఇందులో నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేయాలని కోరారు తెలంగాణ రాష్ట్ర ఫిషర్మెన్ కమిటీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు తుమ్మల గోపాల్ ముదిరాజ్,షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సీనియర్ నాయకులు ఆంచరాములు ముదిరాజలు..సోమవారం హైదరాబాదులోని మత్స్యశాక కార్యాలయంలో మత్స్య సహకార సమాఖ్య చైర్మన్ మెట్టు సాయిని మరియు కమిషనర్ ప్రియలను కలిసి సన్నానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,,,రాష్ట్రంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.అంతేకాకుండా గ్రామాల్లో నేటికీ సొసైటీ లేని వాళ్లు సంఘాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించినట్లు తెలిపారన్నారు. చెరువుల్లో కుంటలో చేపలు వదిలే సమయం ఆసన్నమైంది కాబట్టి, మంచి నాణ్యమైన చేప పిల్లల్ని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని మత్స్యశాఖ కమిషనర్ ను కోరినట్లు తెలిపారు. మత్స్యశాఖ కమిషనర్ మరియు సమాఖ్య చైర్మన్ ను కలిసిన వారిలో షాద్ నగర్ యువత సీనియర్ నాయకులు మంగమధు ముదిరాజ్, గూడూరు సురేష్ ముదిరాజ్,హేమాజిపూర్ పోతుల శివకుమార్, జడ్చర్ల నియోజకవర్గ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు రాజమోని కాలేస్ ముదిరాజ్, షేక్ రెడ్డి, గణపురం నరసింహ ముదిరాజ్, జాకారం మల్లేష్ ముదిరాజ్, తదితరులు ఉన్నారు...

# కాశీపూర్ గ్రామంలోని కురువ సంఘం సమావేశం ఏర్పాటు

**-సంఘం సమావేశంలో నియోజకవర్గ అధ్యక్షులు జగదీశ్వర్**



అక్షర విజేత, తాండూరు తాండూర్ నియోజకవర్గంలోని బషీరాబాద్ మండలం కాశీంపూర్ గ్రామంలోని సోమవారం కురువ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ అధ్యక్షులు జగదీశ్వర్, ఉపాధ్యక్షులు పూజారి పండరి హాజరు, ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కురువ సంఘం అభివృద్ధి చెందాలంటే ముందుగా మనమంతా ఐక్యమత్యంగా ఉండాలి సంఘంలోపల ఒకరికొకరు మర్యాదతో నడుచుకోవాలి కురువ సంఘానికి బిల్డింగ్ నిర్మించుకోవడానికి తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి 21 గుంటాల భూమి ప్రెసిడెంట్ ఇవ్వడం జరిగింది, దీనిని నిర్మించుకోవడానికి మన సంఘంలో ప్రతి ఒక్కరిది సహ సహకారాలు ఉండాలంటే తాండూర్ నియోజకవర్గంలో కురువ సంఘం సభ్యులు సంఘంలో చేరి వారి తోచినటువంటి ఆర్థిక సాయం అందజేయాలని తెలియజేశారు. ప్రతి గ్రామం నుండి కురువ సంఘం సభ్యులు మండల కురువ సంఘం అధ్యక్షులు వారికి బిల్ బుక్కులు ఇవ్వడం జరుగుతుంది రసీదు తీసుకోవాలని వారు అమౌంట్ ఇవ్వాలని తెలియజేశారు. కురువ సంఘం బిల్డింగ్ నిర్మించుకోవడానికి ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ప్రభుత్వం నుంచి 50 లక్షల విడుదల చేయిస్తానని అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మాజీ మండల అధ్యక్షుడు కురువ శివప్ప, కొర్విచెడ్ హనుమప్ప, కాశీంపూర్ శేఖర్ అంజిలప్ప వెంకటప్ప, పెద్దేముల్ గోపాలకృష్ణ, యలల్ మండల్ మహిపాల్, సంఘం సీనియర్ నాయకులు నర్సింలు, జీవన్గి అనంతప్ప బాలప్ప, జిన్గుర్తి నర్సింలు, పూజారి మల్లప్ప,సీనియర్ నాయకులు మల్లేశం. నవల్ గా భాను ప్రసాద్ గౌతపూర్ వెంకటయ్య బాలకృష్ణ వివిధ గ్రామాల నుంచి కురువ సంఘం సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సహాయం లో చిన్నారులు

**-వరద బాధితులను ఆదుకుంటాం.**

**-2,50,232 చెక్కును అందజేత....**

**-ఎమ్మెస్సార్ విద్యాసంస్థల విద్యార్థులు....**



అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి పకృతి వైపరీత్యం వల్ల వచ్చిన భారీ వర్షాల కారణంగా సూర్యపేట జిల్లాలో భారీ నష్టం సంభవించింది మేము సైతం వరద బాధితులను ఆదుకుంటామని చిన్నారులు ప్రతి సంవత్సరం నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవ సన్మాన కార్యక్రమం, ఈ సంవత్సరం సూర్యాపేట జిల్లాలో వరదల కారణంగా బాగా నష్టం జరగడం వల్ల సంబరాలు జరుపుకోవడం సముచితం కాదని భావించి, అట్టి సన్మాన కార్యక్రమానికి సేకరించిన డబ్బులను సూర్యాపేట జిల్లాలోని వరద బాధితులకు సహాయార్థం కావాలని పిల్లలు నిర్ణయించి ఉపాధ్యాయుల సహకారంతో ఒక మంచి కార్యక్రమానికి రూపకల్పన చేశారు. మా డబ్బులను సూర్యాపేట జిల్లాలో నష్టపోయిన వరద బాధితులకు అందజేయాలని ఎమ్మెస్సార్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు 1,50, 116 రూపాయలు, ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్ దురాజుపల్లి విద్యార్థులు 1,00 116 రూపాయలు మొత్తం 2,50,232 రూపాయలు, సోమవారం సాయంత్రం పాఠశాల కరస్పాండెంట్ కోల్లు శ్రీనివాస్, డైరెక్టర్ బి ప్రభాకర్ ,ఎంఎస్ఆర్ సెంట్రల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఉమా, ఎం ఎస్ ఆర్ కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు విద్యార్థులు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కు తమ చేతుల మీదుగా అందజేశారు .

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయసులోనే విద్యార్థులకు సేవ దృక్పథం, సామాజిక బాధ్యత కలిగి ఉండటం అభినందనీయమని ,ఇదే దృక్పథాన్ని కొనసాగించాలని కలెక్టర్ కోరారు. ఉపాధ్యాయులు స్కూల్ యాజమాన్యం సముచిత నిర్ణయాన్ని కలెక్టర్ ప్రసంషించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఇన్చార్జి డిఆర్డిఏ పిడి వివి అప్పారావు కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి సిపిఓ ఎల్ కిషన్ విద్యార్థిని విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# వరద ముప్పు ప్రభావిత ప్రాంతాలలో జిల్లా అధికారులు సందర్శించి యుద్ధ ప్రాతిపదికన పునరుద్దరణ పనులు చేపట్టాలి



అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి హాస్టల్స్, రెసిడెన్సియల్ పాఠశాలలను ప్రత్యేక అదికారులు సందర్శించాలి...ప్రజావాణిలో 84 ధరకాస్తులు.. .ప్రజావాణి దరఖాస్తులు త్వరగతిన పరిష్కరించాలి...

కలెక్టరేట్ సిబ్బంది అందరు బయోమెట్రిక్ హాజరు విధానాన్ని పాటించాలి... జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

వరద ముప్పు ప్రభావిత ప్రాంతాలలో జిల్లా అధికారులు క్షేత్ర స్థాయి లో సందర్శించి యుద్ధప్రాతిపదికన పునరుద్దరణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి కలెక్టర్ ప్రజవాణి లో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.జిల్లాలో అతి భారీ వర్షం నమోదు కావటంతో అధికారులు అందరు అప్రమత్తత అవ్వటంతో పెద్ద ప్రమాదం నుండి బయటపడినామని వరదతో తెగిపోయిన కాలువ కట్టలు, చెరువులు, దెబ్బ తిన్న రోడ్లు, కరెంట్ స్తంబాలు, ట్రాన్సపార్మార్లకు మరమ్మతులు చేపట్టాలని అలాగే అధికారులు వరదతో మునిగిన పంట పొలాలు,మరణించిన పశువులపై , కూలిన ఇండ్ల పై నివేదికలు అందించాలని తదుపరి ప్రభుత్వం ప్రజలకు నష్ట పరిహారం అందిస్తుందని అన్నారు.

సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్సియల్ పాఠశాలలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు సందర్శించి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా శానిటేషన్ చేపించాలని అలాగే హాస్టల్స్ కి, పాఠశాలలకి సంబంధించి నివేదికలు అందజేయాలనీ కలెక్టర్ ఆదేశించారు.మహాత్మ జ్యోతి బాపూలే ప్రజా భవన్ నుండి వచ్చే రాష్ట్ర స్థాయి ప్రజావాణి దరఖాస్తులు అలాగే జిల్లా ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమం మంగళవారం తేది 10-9-2024 ను బుధవారం తేది 11-9-2024 కి వాయిదా వేయటం జరిగిందని ప్రజలు ఈ విషయాన్ని గమనించి బుధవారం ప్రజావాణికి వెళ్లాలని కలెక్టర్ సూచించారు.

కలెక్టరేట్ సిబ్బంది అందరు తప్పకుండా బయోమెట్రిక్ ద్వారానే హాజరు నమోదు చేసుకోవాలని లేనిచో చర్యలు తీసుకోవటం జరుగుతుందని ప్రతి నెల పూర్తి అవ్వగానే సంబంధిత జిల్లా అధికారులకు కార్యాలయ సిబ్బంది హాజరు వివరాలు అందజేయాలనీ కలెక్టర్ అన్నారు. జాతీయ స్థాయి లో అందించే 9 రకాల పంచాయతీ రాజ్ అవార్డులకు గ్రామ పంచాయతీ లు దరఖాస్తు చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. నేటి ప్రజావాణి లో భూ సమస్యలకి సంబంధించి 43 దరఖాస్తులు,జిల్లా సంక్షేమ అధికారికి 7 దరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారికి సంబందించి 6 దరఖాస్తులు, డి ఆర్ డి ఓ కి సంబంధించి 5 దర ఖాస్తు లు, మొత్తం 84 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సి ఈ ఓ అప్పారావు, డి ఎఫ్ ఓ సతీష్ కుమార్, డి ఈ ఓ అశోక్, డి యం హెచ్ ఓ కోటాచలం,సంక్షేమ అధికారులు శంకర్, లత, అనసూర్య, జగదీశ్వర్ రెడ్డి,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించాలి : ఎమ్మెల్యే పద్మావతి




అక్షర విజేత సూర్యాపేట్ ప్రతినిధి ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశంలో పాల్గొని ఆమె మాట్లాడారు. వర్షాలు వచ్చి బాధపడుతున్న గ్రామాలలో మానవ సేవ మాధవసేవే విధంగా ఎవరికి తోచినంత వారు సాయం చేయాలని అన్నారు. అనంతరం డిఎస్పి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ డీజేలకు ఎట్టి పరిస్థితుల్లో పర్మిషన్ లేదని ఎవరైనా డిజేలు పెడితే కేసులు నమోదు చేస్తామని అన్నారు. వాట్సాప్ గ్రూప్ లలో ఏదైనా రెచ్చగొట్టే వీడియోలు పోస్ట్ చేయొద్దు అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో సూర్యనారాయణ, తహసిల్దార్లు సోమపంగు సూరయ్య, ఆంజనేయులు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు,అల్తాఫ్ హుస్సేన్, కనగల నారాయణ, యాద రమేష్, బొలిశెట్టి కృష్ణయ్య, షేక్ నయం, యేసయ్య, పట్టణ సీఐ రాము, ఎస్సై రంజిత్ రెడ్డి, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పల్లె పాలన అస్తవ్యస్తం పత్తలేని ప్రత్యేక అధికారులు.










అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి గ్రామపంచాయతీల్లో సర్పంచ్ల పదవీకాలం ముగియడం, ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో పంచాయతీ కార్యదర్శుల పైనే పనిభారం అధికమైంది. 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు కాకపోవడంతో కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించలేని పరిస్థితి నెలకొంది. ఈ ఏడాది జనవరి 31తో సర్పంచుల పదవీకాలం ముగిసింది. ఫిబ్రవరి 1న ప్రభుత్వం క్లస్టర్ గ్రామాలుగా ఎంపిక చేసి జిల్లాలోని 396 గ్రామపంచాయతీలకు 178 ప్రత్యేక అధికారులను నియమించింది. బాధ్యతలు అప్పగించిన ప్రభుత్వం నిధులు, విధులపై స్పష్టత ఇవ్వకపోవడం ప్రధాన సమస్యగా మారింది. గ్రామపంచాయతీ బ్యాంకు ఖాతాలు ఖాళీగా ఉండటంతో కనీసం విద్యుత్ బిల్లులు, బోరు మరమ్మతులు, చెత్త సేకరణ వాహనాలకు డీజిల్ సైతం కొనలేని పరిస్థితి నెలకొంది. అలాగే గ్రామపంచాయతీల్లో విధులు నిర్వర్తిస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు వేతనాలు చెల్లించలేని దుస్థితి ఉంది.

### నిధులు లేక ఇబ్బందులు..

గ్రామపంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు ప్రధాన ఆధారం. జనాభా అనుగుణంగా ఒక్కొక్కరికి రూ.812 చొప్పున 15 ఆర్థిక సంఘం నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుంది. కాని 2022, ఆగస్టు నుంచి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు రావడం లేదు. పెద్ద పంచాయతీల్లో ఇంటి,వ్యాపార పన్నులు, తైబజార్, ఇంటి నిర్మాణ ఫీజులు, వ్యాపార వాణిజ్య లైసెన్స్ ఫీజుల ద్వారా డబ్బులు జమ అవుతాయి. కాని చిన్న గ్రామపంచాయతీలకు ప్రభుత్వం ఇచ్చే నిధులు తప్పా ఇతర ఆర్థిక మార్గాలు లేవు. ప్రత్యేక అధికారులు గ్రామపంచాయతీల వైపు కన్నెత్తి చూడటం లేదు. పంచాయతీ కార్యదర్శులపై పనిభారం పడటంతో తప్పని పరిస్థితుల్లో చెత్త తరలింపు వాహనాలతో పాటు నీటిని సరఫరా చేసే ట్యాంకర్కు డీజిల్ కొనుగోలుకు అప్పులు చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

### నిధులు కరువు..

ఏడు నెలలుగా పంచాయతీలకు నిధులు రావడం లేదు. దీంతో గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు అప్పులు చేయాల్సి వస్తోంది. తాగునీటి బోర్ల మరమ్మతులకు నిధులు లేక ఇబ్బందులు పడుతున్నాం. సమస్యలను ప్రత్యేక అధికారులకు విన్నవిస్తున్నా నిధులు లేక పరిష్కరించ లేకపోతున్నాం.

గ్రామపంచాయతీ కార్యదర్శుల ఆవేదన ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉంది..

గ్రామపంచాయతీలో కొత్త పాలక వర్గం

గ్రామపంచాయతీల్లో కొత్త పాలక వర్గం ఏర్పడాలి. ఇందుకుగాను పంచాయతీ ఎన్నికలు జరగాలి. ప్రభుత్వం త్వరలోనే ఎన్నికలు పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తోంది. 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరుకాకపోవడంతో చిన్న పంచాయతీల్లో ఇబ్బందులు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇదే సమస్య నెలకొంది. ప్రభుత్వం నిధులు మంజూరు చేయాల్సి ఉంది.

–శ్రీనివాస్

నిర్మల్ జిల్లా పంచాయతీ అధికారి

కొరవడిన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ

నిధులు లేక నిర్వహణ భారం

ఆర్థిక ఇబ్బందుల్లో పంచాయతీ కార్యదర్శులు

జిల్లాలో 396 గ్రామపంచాయతీలు

కార్యదర్శులపై ఆర్థిక భారం..

గ్రామపంచాయతీ బ్యాంకు ఖాతాలు ఖాళీగా ఉండటంతో నిర్వహణ భారం పంచాయతీ కార్యదర్శులపై పడింది. గతంలో చెత్త సేకరణకు కొనుగోలు చేసిన ట్రాక్టర్లు, ఆటోలు పంచాయతీ కార్యదర్శుల పేరిట రిజిస్ట్రేషన్ అయ్యాయి. దీంతో పంచాయతీల్లో ఉన్న నిధులను ముందస్తుగానే కిస్తులకు చెల్లించడంతో పంచాయతీ బ్యాంకు ఖాతాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. అత్యవసర పనులైన మురుగు కాల్వల మరమ్మతులు, తాగునీటి పైపైన్ల లీకేజీలు సరిచేసేందుకు డబ్బులు లేక తప్పని పరిస్థితుల్లో మౌలిక వసతుల కల్పనకు పంచాయతీ కార్యదర్శులు అప్పులు చేయక తప్పడం లేదు.

# పోషకాహారంతో ఆరోగ్యం



అక్షర విజేత కొండపాక పిల్లలకు పోషకాహారం ఇవ్వడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని కొండపాక మండలం మర్పడగ అంగన్ వాడి టీచర్ రాణీ అన్నారు. మర్పడగా అంగన్ వాడి సెంటర్లో సోమవారం పోషకాహార మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారం పై అవగాహన కల్పించారు కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ రఫత్ సుల్తాన, పంచాయతీ కార్యదర్శి పద్మ,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్



అక్షర విజేత పటాన్చెరువు బీరంగూడ లో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బీరంగూడ లోని వడ్డెర యూత్ గణేష్ వారు ఏర్పాటుచేసిన గణనాథుని అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని నరసింహ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీరంగూడ లోని వడ్డెర యూత్ గణేష్ కమిటీ ఆధ్వర్యంలో గణనాథుని ఏర్పాటు చేసి ఆహ్వానించిన ఉత్సవ కమిటీకి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపుతూ ఆ గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం కమిటీ నిర్వాహకులు మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ ను గణేష్ ఉస్తవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వడ్డెర యూత్ గణేష్ కమిటీ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# 'దోస్త్' ప్రవేశాల షెడ్యూల్లో మార్పులు..




అక్షరవిజేత హైదరాబాద్ : రాష్ట్రంలో వర్షాలు, వరదల నేపథ్యంలో డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) స్పెషల్ డ్రైవ్ అడ్మిషన్స్ షెడ్యూల్లో అధికారులు మార్పులు చేశారు. ఈ మేరకు ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, కళాశాల విద్యా కమిషనర్ శ్రీదేవసేనలు సోమవారం సవరించిన షెడ్యూల్ను విడుదల చేశారు. అర్హత గల విద్యార్థులు రూ.400 చెల్లించి ఈ నెల 11 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. 11వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఎంచుకోవచ్చు. ఈ నెల 10న సర్టిఫికెట్ వెరిఫికేషన్ను చేపడతారు. ఈ నెల 12న సీట్లను కేటాయిస్తారు. సీట్లు వచ్చిన వారు ఈ నెల 16 వరకు సెల్ఫ్రిపోర్టింగ్ చేయడంతో పాటు, నేరుగా సీటు వచ్చిన కాలేజీల్లోను రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com